ప్రజాశక్తి

మంగళవారం 13 జనవరి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జిగా బాలాజీ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జిగా చీరాలకు చెందిన యడం బాలాజీ పేరు ఖరారైంది. ఏడాదిపాటు పర్చూరు ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కష్ణ మోహన్ స్థానంలో యడం బాలాజీ బాధ్యతలు చేపట్టనున్నారు. వైసిపి అధినేత జగన్ ఆమంచి కష్ణ మోహన్‌ను పర్చూరు ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆమంచి పర్చూరు వెళ్లినప్పటి నుంచి అక్కడ గ్రూపుల పోరు ఎక్కువైంది. ప్రజా ప్రతినిధులు ఆమంచిని వ్యతిరేకిస్తూ వచ్చారు. మొదటి నుంచి రానున్న ఎన్నికల్లో చీరాల నుంచి పోటీ చేయాలన్న ఆలోచనతో వున్న ఆమంచి ఇటీవల పార్టీ అధినేత జగన్ ను కలిసి చీరాల నుంచి బీసీ అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలిపితే తాను మద్దతు ఇస్తానని, పర్చూరు నుంచి తాను పోటీ చేస్తానని చెప్పినట్లు తెలిసింది. చీరాలకు కరణం వెంకటేష్‌ను అభ్యర్థిగా ప్రకటించే పనైతే తనకే చీరాల టిక్కెట్ ఇవ్వాలని కోరినట్లు తెలిసింది.చీరాల నుంచి కరణం వెంకటేష్ పోటీ చేస్తారని పార్టీ పెద్దలు స్పష్టం చేశారు. పర్చూరు నుంచి పోటీ చేయాలని ఆమంచికి సూచించారు. అందుకు ఆమంచి అంగీకరించలేదు. దీంతో పర్చూరుకు కొత్త ఇన్‌ఛార్జి కోసం అన్వేషించారు. గొట్టిపాటి భరత్, రావి రామనాథం బాబు పేర్లు పరిశీలన లోకి వచ్చాయి. పర్చూరు నుంచి కాపు సామాజిక వర్గానికి చెందిన వారినే ఎన్నికల బరిలో నిలపాలని పార్టీ అధినేత జగన్ భావిస్తున్న నేపథ్యంలో యడం బాలాజీ, కంది రవిశంకర్, మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. చివరకూ యడం బాలాజి పేరును ఖరారు చేసినట్లు తెలిసింది.

అన్ని నియోజకవర్గాలు జాగ్రత్తగా చూసుకో..

- బాలినేనికి పూర్తి బాధ్యతలు అప్పగించిన జగన్
- 21 తర్వాత ఇళ్ల స్థలాల పంపిణీకి సిఎం ఒంగోలు రాక
- ఒంగోలు ఎంపీ అభ్యర్థి భాస్కరరెడ్డి అని స్పష్టీకరణ
- పర్చూరు వైసిపి అభ్యర్థిగా యడం బాలాజీ ఖరారు

సిఎం జగన్‌తో ఎమ్మెల్యే బాలినేని, భాస్కరెడ్డి, బాలినేని ప్రణీత్ రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

పార్టీ గెలుపుకోసం అన్ని నియోజకవర్గాలను జాగత్తగా చూసుకో.. నీదే బాధ్యత.. అందరి గెలుపుకోసం గట్టిగా పని చేయాలని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి సిఎం జగన్ సూచించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు బాధ్యతను బాలినేనికే అప్పగించారు. సిఎం జగన్‌తో బాలినేని, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి, భాస్కరరెడ్డి తదితరులు సోమవారం భేటీ అయ్యారు. సుదీర్ఘంగా అనేక విషయాలు చర్చించారు. బాలినేని కూడా తన అభిప్రాయాలు, ప్రాధాన్యతలను మరోసారి సిఎం జగన్‌తో చర్చించారు. తన ప్రతిపాదనలకు కారణాలను కూడా భేటీలో వివరించారు. తాను కొన్ని విషయాలను ఎందుకు విభేదించాల్సి వచ్చిందనే అంశాలను కూడా సిఎంకు స్పష్టంగా చెప్పారు. ఇప్పటి వరకూ బాలినేని అసంతృప్తితో ఉన్నందున మిగతా నియోజక వర్గాల్లోనూ నేతలు ఆందోళనగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే రెండ్రోజుల క్రితం ఒంగోలు వచ్చిన బాలినేని పట్టణంలోఇళ్ల స్థలాల వ్యవహారంపై దృష్టిసారించారు. సిఎంఒ నుంచి పిలుపు రావడంతో సోమవారం వెళ్లారు. మధ్యాహ్నం తర్వాత సిఎంఒకు చేరుకున్న బాలినేని తన కుమారుడు, వియ్యంకుడితో కలిసి ▶ 2లో

బీసీల అభివృద్ధికి పెద్దపీట : దామచర్ల ▲ 2లో

మహనీయుడు వెంకటస్వామి ▲ 5లో

పేదరిక నిర్మూలనే ధ్యేయం : మంత్రి ▲ 8లో

ఎన్నికల విధులపై అవగాహన ఉండాలి

కలెక్టర్ దినేష్ కుమార్

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా స్వేచ్ఛగా, సజావుగా నిర్వహిం చేందుకు సంసిద్ధం కావాలని, నోటిఫికేషన్‌కు ముందు, తరువాత చేపట్టాల్సిన విధులపై పూర్తి అవగాహన కలిగివుండాలని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. స్థానిక స్పందన హాలు నుంచి ఆర్‌డిఒలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, డిఇఇలు, ఎఇలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గ దర్శకాలను అందరూ కచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన ఎన్నికల విధులను సజావుగా నిర్వర్తిం చాలన్నారు. ఇందుకోసం కావాల్సిన పరికరాలు సామగ్రిని సమకూరు ్చకోవా లన్నారు. గత 22న ప్రకటించిన ఓటర్ల జాబితా సరిగా ఉందో లేదో ఒకసారి సరి చూసుకోవాలన్నారు. ఆర్ఒ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అధికారులకు ఎన్నికల ప్రక్రియపై అవస రమైన శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసు కోవాలన్నారు. ఓటర్ల జాబితాలో మార్పు, చేర్పులకు సంబంధించి పెండింగ్‌లో వున్న ఫారాలను రానున్న 3,4 రోజుల్లో డ్రైవ్ మోడ్ లో క్లియర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

ఇళ్ల నిర్మాణ లక్ష్యాలపై ప్రత్యేక దష్టి సారించి నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. పనుల్లో అలసత్వం వహిస్తే సహించేదిలేదన్నారు. నవరత్నాలు- పేదల ందరికీ ఇల్లు పథకంలో జిల్లాలో జరుగు తున్న లబ్ధిదారుల ఇంటి స్థలాల ▶ 2లో

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఎస్‌పి పి.పరమేశ్వర రెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్‌పిగా పి.పరమేశ్వర రెడ్డి సోమవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్‌పి మల్లిక గర్గ్ తిరుపతి జిల్లా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో పి.పరమేశ్వర రెడ్డి జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టారు. తొలుత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, డిజిపికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల భద్రత ▶ 2లో

అర్జీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

స్పందన, జగనన్నకు చెబుదాంలో ప్రజల నుంచి వచ్చే అర్జీల పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల సర్వే సమస్యలపైనే అర్జీలు స్పందనలో అధికంగా నమోదవుతున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వేయర్లు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతోనే ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. భూముల సర్వేపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. సర్వేశాఖలోని అధికారులు తమ పనితీరు మార్చుకోవాలన్నారు. నిర్లిప్తంగా వ్యవహరించే సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీలు పునరావతం కాకుండా అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు గడువు తీరినప్పటికీ పరిష్కరించకపోతే సంబంధితశాఖ అధికారులను బాధ్యులుగా చేయాల్సి ఉంటుందన్నారు. వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. విద్యుత్ శాఖలో రెండు, వైద్య ఆరోగ్య శాఖలో ఒకటి, పంచాయతీలో ఒకటి, జల వనరుల శాఖలో ఒకటి, ఆర్‌డబ్ల్యుఎస్‌లో ఒకటి, మెప్మాలో ఒక అర్జీ పెండింగ్ లో ఉండడంపై అధికారులను నిలదీశారు. గడువు తీరిన అర్జీలు పెండింగ్ లో ఉండరాదని స్పష్టం చేశారు.

కులగణన సర్వే వేగంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడలలో బాపట్ల జిల్లా జట్లు ఫైనల్స్ కు చేరడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ,, అధికారులు పాల్గొన్నారు.

అన్ని నియోజక వర్గాలు జాగ్రత్తగా చూసుకో..

(మొదటిపేజీ తరువాయి)

సిఎంను కలిశారు. కుటుంబ సభ్యులు సమక్షంలో కొన్ని విషయాలు చర్చ సాగాక తర్వాత బాలినేని పార్టీ విషయాలు సిఎంతో చర్చించారు. ఈభేటీలో అనేక విషయాలపై స్పష్టత వచ్చింది. ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డినే ఖరారు చేశారు. సిఎం నిర్ణయానికి బాలినేని కూడా అంగీకరించారు. మాగుంట వైసిపి నుంచి ఔట్ అయ్యారు. ఆయన వ్యవహారం చర్చకు వచ్చిందా? లేదా? అనేదీ ప్రశ్నార్థకంగానే మారింది. బాలినేని కూడా సిఎం నిర్ణయాలకు ఎదురు చెప్పడం అనవసరం అనే భావనకు వచ్చేశారు. దీంతో చెవిరెడ్డి ఎంపీ అభ్యర్థిగా ఖరారయ్యారు. పర్చూరు నుంచి ఆమంచి పోటీకి సిద్ధంగా లేకపోవడంతో అక్కడ యడం బాలాజీ పేరును ఖరారు చేశారు. దీనిపై ఈ భేటీలో చర్చ సాగింది. ఇక ఆమంచి కృష్ణమోహన్ పరిస్థితి ఏమిటనేదీ చూడాలి. వైసిపి నుంచి ఈయన ప్రస్థానం కూడా ముగిసినట్లేనంటున్నారు. ఇక ఒంగోలులో పేదలకు 25వేల ఇళ్ల స్థలాల పంపిణీ కోసం సిఎం జగన్ ఈనెల 21లేదా 25లోపు ఒంగోలు రానున్నారు. తేదీ ఇంకా అధికారికంగా ఖరారు కావాల్సిఉంది. సిఎంను కలిశాక బయటకు వచ్చిన బాలినేని ప్రజాశక్తితో మాట్లాడుతూ సిఎంతో జరిగిన సమావేశంలో అనేక అంశాలు చర్చిం చామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం జాగత్తగా చూసు కోవాలని చెప్పారన్నారు. జిల్లాలో పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం తాను శక్తివంచన లేకుండా పనిచేస్తామని సిఎంకు చెప్పామన్నారు. 21 తర్వాత ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమానికి సిఎం హాజరవుతారని చెప్పారు.

ఎన్నికల విధులపై అవగాహన ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

రిజిస్ట్రేషన్ కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షిస్తూ, గ్రామ/వార్డు సచివాలయాల్లో చేపట్టిన ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో 51 వేల మందికి ఇళ్ల స్థలాలకు సంబంధించి పట్టాలు మంజూరు చేశామని, అందులో సుమారు 22 వేల మందికి ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ అయ్యాయన్నారు. మిగిలిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ కార్యక్రమంపై ప్రత్యేక దష్టి సారించి వంద శాతం కార్డులు పంపిణీ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత, జడ్‌పి సిఇఒ బి. జాలి రెడ్డి , గహ నిర్మాణ శాఖ పీడీ ఈమని పేరయ్య, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ పీడీ టి.వసుంధర, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒ , సంబంధిత శాఖల ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

(మొదటిపేజీ తరువాయి)

విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని నేరాల తీరుపై లోతుగా చర్చించి, బెటర్ పోలీసింగ్ అందించేందుకు శాయశక్తుల కషి చేస్తామన్నారు. జిల్లా ప్రజలు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన పి.పరమేశ్వర రెడ్డిని ఎఎస్‌పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఎస్‌పి (క్రైమ్)యస్.వి. శ్రీధర్ రావు, ఎఆర్ అదనపు ఎస్‌పి అశోక్ బాబు, అన్ని సబ్ డివిజనల్ డిఎస్‌పిలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు కలిపి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



వైవీ సుబ్బారెడ్డితో తాళ్లూరు జడ్పీటీసీ, ఎంపీటీసీ

వైవీని కలిసిన తాళ్లూరు జడ్పీటీసీ, ఎంపీటీసీ

ప్రజాశక్తి-దర్శి: ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత రాజ్యసభ వైసీపీ అభ్యర్థి వైవీ సుబ్బారెడ్డి రాజ్యసభ సభ్యులుగా నామినేషన్ వేసిన సందర్భంగా తాడేపల్లిలో ఆయనను తాళ్లూరు జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, ఎంపీపీ టి శ్రీనివాసరావు, శ్రీకాంత్‌రెడ్డి, యలమందారెడ్డి కలిశారు.

బీసీల అభివృద్ధికి పెద్దపీట

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్‌రావు

సమావేశానికి హాజరైన బిసి నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టిడిపి హయాంలోనే బీసీలను అన్నివిధాల అభివృద్ధి చేసి వారికి పెద్ద పీట వేసినట్లు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. స్థానిక పాటిబండ్ల గోపాలస్వామి కన్వెన్షన్ సెంటర్‌లో ఒంగోలు నియోజకవర్గ జయహో బీసీ సభ సోమవారం నిర్వహించారు. తొలుత టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు, మహాత్మా జ్యోతిరావ్ పూలే, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి టిడిపి ఒంగోలు నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ స్వర్గీయ ఎన్‌టిఆర్ నుంచి నేటి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు వరకూ బీసీల అభివృద్ధికి చర్యలు చేపట్టారన్నారు. కుల వృత్తులు చేసుకుంటున్న బీసీలకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చి వారికి ఆర్థికంగా ఆదుకున్న ఘనత టిడిపికి దక్కుతుందన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ మాట్లాడుతూ టిడిపి బీసీలకు వెన్నెముకగా ఉన్నారని, వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సైతం మహిళలకు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. అందరి సహకారంతో రానున్న ఎన్నికలలో టిడిపి విజయ దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా పరిశీలకులు వినుకొండ సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు వైవి.సుబ్బారావు, రాచగొర్ల వెంకట్రావు, జూటూరి కృష్ణ, కొత్తపట్నం మండల నాయకులు గేనం సుబ్బారావు, రామచంద్ర గౌడ్, తమ్మిశెట్టి రమాదేవి, టి.అనంతమ్మ, కొక్కిలిగడ్డ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా అభివృద్ధికి కృషి: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అధికారులు తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాలో తాజాగా స్థాపించిన 313 పరిశ్రమలకు రూ.11.08 కోట్లు రాయితీ నగదును జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్న లబ్ధిదారులంతా తమ ఉత్పత్తులను మరింతగా అభివద్ధి చేసుకోవాలని సూచించారు. బాపట్ల జిల్లాను పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దాలన్నారు. బాపట్ల జిల్లాలో ఉత్పత్తులు పెరిగితే ఆర్థికాభివద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఆ దిశగా అధికారులు పనిచేయాలన్నారు.బాపట్ల, చీరాల, అద్దంకి ప్రాంతాలలోని ఎపిఐఐసి భూముల్లో పరిశ్రమల స్థాపనకు అనుమతులు ఇవ్వడానికి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వై.రామకష్ణ, ఎల్‌డిఎం శివకష్ణ, కమిటీ సభ్యులైన జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకష్ణ, డిక్కీ జిల్లా అధ్యక్షుడు భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న తేళ్ల చంద్రశేఖర్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట 40వ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్‌లో కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్ పది లక్షల రూపాయల గ్రాంటుతో ఏర్పాటు చేయనున్న గ్రావెల్ రోడ్డుకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇక్కడ ఎస్సీలు, బీసీలు ఎక్కువగా ఉన్నారని, గత 20 సంవత్సరాలుగా సరైన రోడ్డు సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఆ విషయం స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకురాగా వెంటనే కమిషనర్‌కు సమస్యను వివరించినట్లు తెలిపారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి కూడా రోడ్ల సదుపాయాలపై వివరించారు. డివిజన్లో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వెంటనే పనులు చేయమని కమిషనర్‌ను ఆయన ఆదేశించారని తెలిపారు. అలాగే గత రెండు సంవత్సరాల నుంచి డివిజన్‌లో దాదాపు రూ.2.5 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇంకా రూ.50 లక్షల పనులు చేయాల్సి వుందని అన్నారు. త్వరలో సాంఘిక సంక్షేమ మంత్రి మేరుగ నాగార్జున దృష్టికి తీసుకెళ్లి రోడ్లన్నీ ప్రారంభం చేయిస్తానని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు జిగురు వెంకటేష్ రెడ్డి, వడల్ నారాయణ, గుంజి ఏడుకొండలు, రావూరి శ్రీనివాసరెడ్డి, మచ్చ శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ సోషల్ మీడియా ప్రచారంలో వాస్తవం లేదు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసీపీ సోషల్ మీడియా ప్రచారంలో వాస్తవం లేదని టిడిపి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ షేక్ అజారుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న చేరికలపై వైసీపీ సోషల్ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నీటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా వినోదాలకు, పబ్లిసిటీకి ఈ సోషల్ మీడియా పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సోషల్ మీడియా ప్రతినిధులు చేకూరి నాగరాజు, చేదూరి కిశోర్, హుస్సేన్, గణేష్, రంజిత్, నాని తదితరులు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

A.S.No. 52 / 2019

కేదారి శ్రీనివాస రావు – అప్పిలెంట్

Vs

జంగం ప్రమీలమ్మ, వగైరాలు – రెస్పాండెంట్లు

To,

1. (R2) కేదారి వెంకటేశ్వర రావు, తండ్రి వెంకయ్య,
2. (R6) గునుకుల కోటేశ్వర రావు, తండ్రి బాలయ్య,

ఒంగోలు, ప్రకాశం జిల్లా.

అప్పిలెంట్ O.S.No.239/2010 జడ్జిమెంట్‌పై అప్పీలు దాఖలు చేసినందున అప్పీలులో మీకు నోటీసు పంపిననూ జారీ కానందున మీ నోటీసు నిమిత్తం ఇందు విషయమై ఆక్షేపణలు ఉన్నయెడల **తే15-02-2024 ది పగలు 10 గంటలకు** ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

జె.నరసింహారావు,

అడ్వకేట్, గుంటూరు.

పబ్లిక్ నోటీస్

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా గిద్దలూరు గ్రామం, పాండురంగారెడ్డినగర్ నివాసి అయిన **పాలడగు వెంకటేశ్వర్లు గారి భార్య ఆదినారాయణమ్మ గారు** మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు, యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియ జేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గిద్దలూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టరు కాబడిన విక్రయ **దస్తావేజు నెం. 66/2020** ద్వారా కొనుగోలు చేసి, తదుపరి సదరు దస్తావేజు నకు **1459/2020**గా సదరు సబ్ రిజిస్ట్రారులో రిజిస్ట్రారు కాబడిన సవరణ దస్తావేజు ద్వారా సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించు చున్నారని, మరియు ఈ ఆస్తికి సంబంధిచిన ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన గిద్దలూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టరు కాబడిన **దస్తావేజు నెం. 3355/2015**ను పోగొట్టు కున్నారని, ఎంత వెతికిననూ ఈ రోజు వరకు దొరకలేదని చెప్పియున్నారు. ఈ విషయమై నా క్లయింటు గిద్దలూరు పోలీస్ స్టేషన్లో కంప్లయింటు ఇచ్చి ఉన్నారని, సదరు పోలీసువారు సదరు దస్తావేజు దొరకలేదని సర్టిఫికేట్ ఇచ్చియున్నారు. నా క్లయింటు సదరు ఆస్తిపై లోన్లు నిమిత్తం **LIC Housing Finance Ltd,** ఒంగోలు వారిని సంప్రదించియున్నారు.

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా దిగువ షెడ్యూలుదాఖలా ఆస్తిపై ఎవరికైనను లేదా ఏ వ్యక్తులకైనను ఏ విధమైన అభ్యంతరములు లేదా హక్కులు లేదా ఆసక్తి ఉన్నా లేదా పైన పేర్కొనబడిన పోయిన దస్తావేజు దొరికిన, దయచేసి ఈ క్రింది పేర్కొనబడిన సంతకం దారుని, వ్యక్తి గతంగా గానీ లేదా అడ్వకేట్ ద్వారా గాని అన్ని దస్తావేజులతో ఈ నోటీసు ప్రచురించిన **15 (పదిహేను) రోజులలోగా** సంప్రదించగలరు. లేనచో నా క్లయింటు పైన పేర్కొన్న దస్తావేజు దొరకలేదని, ఎవరికీ ఏ విధమైన హక్కులు గానీ, అభ్యంతరములు గానీ లేవని భావించవలసి వస్తుంది. నిర్ణీత గడువు దాటిన తరువాత సదరు ఆస్తికి సంబంధించి వచ్చు ఏ విధమైన క్లెయిములు నా క్లయింటును గానీ, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఏల్ వారిని గానీ బద్ధపరచజాలవు. షెడ్యూలు: ప్రకాశం జిల్లా, మార్కాపురం రి.డి. గిద్దలూరు స.రి.ఆలోని గిద్దలూరు మండలం, గిద్దలూరు నగర పంచాయతీలో చెరిన గిద్దలూరు సర్వే నెం. 524/1 దాఖలా 9 నెంబరు ప్లాటు స్థలమునకు హద్దులు : **తూర్పు :** రోడ్డు, **దక్షిణం:** 10 నెంబరు ప్లాటు, **పడమర :** ప్లాటు నెం. 8 స్థలము, **ఉత్తరం :** రోడ్డు, ఈ హద్దులలోని 167.901 చ.గజాలు లేదా 140.382 చదరపు మీటర్ల స్థలము.

స్థలం : ఒంగోలు

తేది. 12-02-2024

Sd/

చల్లా వెంకటప్పారెడ్డి, అడ్వకేట్

చల్లా వెంకటప్పారెడ్డి, అడ్వకేట్

డోర్ నెం. 46-139-67/ఎ, 2వ లైను, కృష్ణానగర్, వేంకటేశ్వరస్వామి గుడి దగ్గర, సమతానగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఫోన్ : 9848044909

దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం పూనూరు గ్రామానికి చెందిన దొడ్డా రమేష్ తండ్రి రామ్మూర్తికి చెందిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. పూనూరు గ్రామం నుండి యద్దనపూడికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా సదరు దస్తావేజులు పోయినవి. దస్తావేజుల నెంబరు 1447/2023 SRO చీరాల. ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల క్రింది మా చిరునామాకు తెలియజేయవలసిందిగా ప్రార్ధన.

ఇట్లు

దొడ్డా రమేష్ తండ్రి **దొడ్డా రామ్మూర్తి**

పూనూరు (గ్రామం),(పిఓ)

యద్దనపూడి మండలం బాపట్ల జిల్లా.

సెల్ : **7799442416**

Notice

IN THE COURT OF THE HON'BLE
II ADDL.DIST. JUDGE::GUNTUR
M.V.O.P.No: 853 / 2019

Between:
Jandhyala Venkatachala Subbaraya Sarma @Chalapathi Sastry and another ...Petitioners

And

Mallavarapu Koti Reddy &Others ...Respondents

To,
R-4: Jillela Venkata Rao (LR of D2/ R2), S/o.Narasimha Rao, R/o.Door No:1-24, Vellampalli Village, Maddipadu Mandal, Prakasam Dist.

పై నెంబరు O.P.ని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 4వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:22-02-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోన వలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:22-02-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్ ,
పిటీషనర్స్ తరపు అడ్వకేట్,
రవీంద్రనగర్, గుంటూరు.

నోటీసు

నా ఇంటి ఒరిజినల్ డాక్యుమెంటు 1976 జనవరి 28న చీరాల రిజిస్టర్ ఆఫీస్‌లో చీరాల గ్రామ కాపురస్థుడు గాదెరెడ్డి సత్యనారాయణ నుండి డిటో చీరాల గ్రామ కాపురస్తుడు రాజేంద్రబాబురావు నాయుడు తండ్రి రామచంద్రనాయుడు కొనుగోలు చేసిన రిజిస్టర్ డాక్యుమెంటు చీరాల ఆర్టీసీ బస్టాండ్ లో 05-01-2024న పోయినది . సదరు స్థలాన్ని అనంతరం ఆర్ రాజేంద్రబాబురావు నాయుడు నుండి తొత్తర అప్పలనాయుడు తండ్రి అప్పన్న కొనుగోలు చేశారు. అప్పలనాయుడు నుండి కోటా ప్రసాద్‌రెడ్డి గారు తండ్రి సుబ్బారెడ్డి అనునేను కొనుగోలు చేసినాను సదరుపై 1976 డాక్యుమెంటు పోయి నందున ఎవరికైనా దొరికిన యెడల ఈదిగువ అడ్రస్‌కి తెలియజేయవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు

కోటా ప్రసాద్‌రెడ్డి,

గండి శీను బజార్

శ్రీరామ నగర్ 25 వార్డ్,చీరాల

సెలో: **9885732590.**

MARKAPUR MUNICIPALITY

e-procurement tender notice Roc.No.76-2022-E1, Dt: 12-02-2024

NIT. No.198/2023-24 to 223/2023-24 (Twenty Six Works only)

GGMP Funds (2022-23),15th FC Grant & General Funds - Rs.201.00 lakhs

Further details can be seen at 'e' procurement Market place in www.apeprocurment.gov.in officer inviting bids Commissioner, Markapur Municipality, Markapur, Andhra Pradesh.

Ph: 9704111535

sd/- xxxxxxx
Commissioner
Markapur Municipality.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

అనాథలకు విద్యార్థుల సాయం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

న్యూలైఫ్ ఏంజెల్ ఫౌండేషన్‌లోని అనాథలకు యండ్రపల్లి పాఠశాల విద్యార్థులు సోమవారం ఆర్థిక సాయాన్ని అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ దేశానాయక్ తెలిపారు. పాఠశాల విద్యార్థులు, తమ తల్లిదండ్రులు, గ్రామస్థుల వద్ద సేకరించిన రూ.2,652ను ఫౌండేషన్ సభ్యులకు విరాళంగా అందించారు. విద్యార్థుల దాతృత్వానికి గ్రామస్థులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. అధిక మొత్తంలో విరాళాలు సేకరించిన విద్యార్థులు డి అమూల్య, మోహన కృష్ణ, శివశంకర్ నాయక్‌లకు సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ లక్ష్మీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు బి సోమ్లా నాయక్, బి రాజమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

సైకో భర్తను కఠినంగా శిక్షించాలి

పెద్ద కూతురు విక్రయంపై సమగ్ర విచారణ జరిపించాలి ● పోలీసులు నిర్లక్ష్యం వీడాలి: ఐద్వా

ప్రజాశక్తి-కనిగిరి

భార్య, కన్న బిడ్డలపై 20 సంవత్సరాలుగా విచక్షణారహితంగా దాడి చేసి హింసిస్తూ ప్రాణాలు సైతం తీసేందుకు పాల్పడుతున్న గిరిజన మహిళ సైకో భర్త కోటేశ్వరరావును కఠినంగా శిక్షించాలని ఐద్వా కనిగిరి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే బషీర, ప్రసన్న డిమాండ్ చేశారు. కనిగిరి పట్టణంలోని ఐద్వా కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కనిగిరి మండలం మాచవరంలో నివసిస్తున్న గిరిజన మహిళ పొట్టెమ్మపై ఆమె భర్త దాడి చేసి చంపుతానని బెదిరించటం దుర్మార్గమని అన్నారు. ఐదుగురు ఆడపిల్లలు ఉండగా పోషించాల్సిన భర్త వేధించడం, పెద్ద కూతుర్ని తల్లికి తెలియకుండా విక్రయించడం దారుణమన్నారు. వ్యసనాలకు బానిసై సైకో లాగా వ్యవహరించడం కిరాతకమన్నారు. శనివారం రాత్రి భర్త దాడి విషయంపై పోలీసులకు భార్య ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఐద్వా మహిళలు చొరవతోనే పోలీసులు కదిలారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి గిరిజన మహిళ పొట్టెమ్మకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. బాధిత మహిళకు న్యాయం జరిగే వరకూ ఐద్వా అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాధితురాలు పొట్టెమ్మ, ఐద్వా నాయకులు ఎలీషమ్మ, వెంకటమ్మ, ప్రమీల చిన్నక్క, శాంతకుమారి, రత్తమ్మ, నారాయణమ్మ, తిరుపతమ్మ, విజయలక్ష్మి, రమిజాబి తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా నాయకులు, బాధితురాలు పొట్టెమ్మ

పొగాకు బ్యారెన్ దగ్ధం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని గుర్రపడియలో పొగాకు బ్యారెన్ దగ్ధం అయింది. గుర్రపడియ గ్రామానికి చెందిన ఆళ్ల శ్రీనివాసులరెడ్డి అనే రైతుకు చెందిన పొగాకు బ్యారెన్ క్యూరింగ్ జరుగుతుండగా కర్రజారి మొద్దుగొట్టంపై పడడంతో అగ్ని ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే క్యూరింగ్ అవుతున్న పొగాకు మొత్తం కాలిపోయింది. పొగాకు అల్లిన కర్ర జారిపడటంతో ప్రమాదం జరిగినట్లుగా స్థానికులు తెలిపారు. మొత్తం సుమారు రూ.4 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు స్థానికులతో పాటు, అగ్నిమాపక సిబ్బంది, రైతులు కూడా తెలిపారు.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పురందేశ్వరి

బిజెపిలో చేరిన కావూరి వాసు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామానికి చెందిన మనం-మనఊరు-మన ఈదుమూడి సేవాసంస్థ వ్యవస్థాపకుడు కావూరి వాసు బిజెపిలో చేరారు. విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో సోమవారం ఆయన పార్టీలో చేరారు. పురందేశ్వరి వాసుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వాసు గతంలో టిడిపిలో చురుకైన పాత్ర పోషించారు. నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు వద్ద దత్తసాయి కోల్డ్ స్టోరేజ్, మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు వద్ద అమరావతి కోల్డ్ స్టోరేజ్, టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం వద్ద సిద్ధార్థ కోల్డ్ స్టోరేజ్‌కి మేనేజింగ్ పార్టనర్‌గా వ్యవహరిస్తున్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం: బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసీపీ ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం దర్శి నగర పంచాయతీ శివరాజ్‌నగర్‌లో మన ఊరికి మన శివన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాజ్‌నగర్‌లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. చైతన్య రథంపై ప్రచారం చేసి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట వేశారని అన్నారు. ప్రతి ఇంటికీ పథకాలు అందాయని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించుకోవాలని అన్నారు. మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డి తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, కార్పొరేషన్ డైరక్టర్లు ఎస్ఎం బాషా, కుమ్మిత అంజిరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కత్తికోట హరీష్, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ఏపీఐఐసి చైర్మన్‌గా జంకె

ప్రజాశక్తి-మార్కాపురం

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపిఐఐసి)చైర్మన్‌గా జంకె వెంకటరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన వైసిపి జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న విషయం తెలిసిందే. 1994లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా, 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో టిక్కెట్ దక్కలేదు. 2019 ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే టిక్కెట్ కుందురు నాగార్జునరెడ్డికి ఇచ్చిన విషయం తెలిసిందే. ఈసారి 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ తనకే దక్కుతుందని జంకె భావించారు. అనూహ్యంగా టిక్కెట్ గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు రావడంతో జంకె అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వలేకపోయిన వైసిపి అధిష్ఠానం జంకెను సంతృప్తి పరిచేందుకు కీలకమైన కార్పొరేషన్ పదవి ఇచ్చినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

స్వచ్ఛందంగా 150 బోర్లు ఏర్పాటు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

యర్రగొండపాలెం నియోజకవర్గ స్థాయిలో స్వచ్ఛందంగా 150 మంచినీటి బోర్లు ఏర్పాటు చేసినట్లు ఏవీఎం ట్రస్ట్ మిషన్ అధినేత డాక్టర్ జె జాన్‌బాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని యర్రగొండ పాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు, పెద్దదోర్నాల, పెద్దారవీడు మండలాల్లో బోర్లు వేయించినట్లు తెలిపారు. గతేడాది కూడా 150 బోర్లను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా నీటి ఎద్దడి ఉన్న చోట కోరితే స్వచ్ఛందంగా బోరు వేయిస్తానని తెలిపారు.

జడ్పీ పాఠశాలలో ఎన్‌సిసి యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి-దొనకొండ

దొనకొండ జడ్పీ ఉన్నత పాఠశాలకు మంజూరైన ఎన్‌సీసీ యూనిట్‌ను ఒంగోలు 34 ఆంధ్రా బెటాలిన్ కమాండింగ్ ఆఫీసర్ కె సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. ముందుగా జాతీయ, ఎన్‌సీసీ జెండాలను ఆవిష్కరించి సెల్యూట్ చేసి జాతీయగీతం ఆలపిస్తుండగా ఎన్‌సీసీ విద్యార్థులు బ్రమ్‌బీట్ మ్రోగిస్తూ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ఎన్‌సీసీ 34వ బెటాలిన్‌లో నాలుగు డివిజన్ల పరిధిలో 28 పాఠశాలలు, 12 కాలేజీలు నడుపుతున్నట్లు తెలిపారు. ఇందులో 2,740 మంది విద్యార్థులు ఉండగా ఏడాదికి రెండు, మూడు క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే సమ్మర్‌లో ఎన్‌సీసీ క్యాంపు దొనకొండలో నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. ఎంపీపీ ఉషారాణి మాట్లాడుతూ దొనకొండ జడ్పీ పాఠశాలకు ఎన్‌సీసీ మంజూరు కావటం ఎంతో ఆనందదాయకమన్నారు. అందుకు శ్రమించిన హెచ్ఎం రామాంజనేయులు, పీడీ నరసింహారావులను అభినందించారు. ఎన్‌సీసీ విభాగంలో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా నేర్చుకుంటే భవిష్యత్తులో ఎంతో ప్రయోజకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు సాంబశివరావు, అమీర్, హెచ్ఎంలు వివి రామాంజనేయులు, పీడి నరసింహారావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని మురారిపల్లి పరిసరాల్లోని ఊరబోడు దగ్గర ఉపాధి పనులను సర్పంచ్ ఏకుల ముసలారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలంతా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వలసలు నివారించేందుకే ప్రభుత్వం ఉపాధి పనులను కల్పిస్తున్నట్లు తెలిపారు. జాబ్‌కార్డు లేని ప్రతి ఒక్కరూ జాబ్‌కార్డులు పొందాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు చేసి ఎక్కువ మొత్తంలో వేతనం పొందేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని ఉపాధి సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రమణారెడ్డితో పాటు 200 మంది కూలీలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమితి కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సమితి నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యర్రగొండపాలెం ఉద్యోగుల సమితి అధ్యక్షులుగా ఎస్ఎం సుభాని (జడ్పి హైస్కూల్ గణపవరం), ఉపాధ్యక్షులుగా కె రామసుబ్బారెడ్డి (ఎంపిపి స్కూల్ త్రిపురాంతకం), ప్రధాన కార్యదర్శిగా వివి నారాయణ (యర్రగొండపాలెం), సంయుక్త కార్యదర్శిగా పి ఝాన్సీరాణి (జడ్పి హెచ్ఎస్ గొల్లపల్లి), కోశాధికారిగా డివి రమేష్ (టైపిస్ట్ పుల్లలచెరువు), కౌన్సిలర్-1గా పి ఖాసీం సాహెబ్ (జడ్పి హైస్కూల్ బోయలపల్లి), కౌన్సిలర్-2గా ఎస్‌ఏ రసూల్ (జడ్పి హైస్కూల్ పివిపల్లి) ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎస్ఎం సుభాని మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వపరంగా రావాల్సిన వాటిని సాధించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని తెలిపారు. సంఘాన్ని ఐకమత్యంగా ముందుకు నడుపుతానన్నారు.

ఉద్యోగుల సమితి నూతన కార్యవర్గం

పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చీమకుర్తి: ఈ నెల 16న జరిగే గ్రామబంద్-పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. సోమవారం స్థానిక పంగులూరి కృష్ణయ్య భవనం ఆవరణలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు మండల కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. కార్పొరేట్ల వ్యవస్థకు అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. రైతు ఉద్యమానికి తలవంచి, నల్ల చట్టాలను రద్దు చేసినా, వాటిని మరో రూపంలో అమలు చేస్తోందన్నారు. విద్యుత్ చట్టం సవరణ బిల్లు పార్లమెంట్ ముందు పెట్టి, కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చి, సామాన్య ప్రజలపై నిత్యావసర వస్తువులపై ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్ నిర్వహించాలని, పరిశ్రమలు అన్నింటిలో కార్మికులు సమ్మె జరపాలని నిర్ణయించాయన్నారు. గ్రామీణ బంద్‌ను మండలంలో జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కె చిన్నపురెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు కొల్లూరి వెకంటేశ్వర్లు, పి ఓబులరెడ్డి, సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు పాల్గొన్నారు.

యూనియన్ అభివృద్ధికి కార్మికులు తోడ్పడాలి

ప్రజాశక్తి-సిఎస్ పురం

విద్యుత్ కార్మికులు తమ యూనియన్ అభివద్ధికి పాటుపడాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమాకాంత్ తెలిపారు. ఏపీ ఈఈయు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిఎస్ పురంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులంతా ఏకతాటిపై నడిచి తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు పాటుపడాలన్నారు. యూనియన్ సభ్యులందరూ డిపార్ట్‌మెంట్‌ను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఏపీ ఇఇయు ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు విద్యుత్ కార్మికులే నాయకులుగా భారతదేశంలో నడపబడుచున్న ఏకైక యూనియన్ ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మికులు హరి, కృష్ణ, ప్రసాద్, అబ్దుల్, కృష్ణ, ఖాజానాయబ్‌రసూల్, రమేష్‌బాబు, బాజీవలి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల పెంపకం పరికరాలు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

పేద మహిళలకు ఎఫర్ట్ చేయూత

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పేద మహిళలు ఆర్థికంగా ఎదగడానికి చేయూత ఇవ్వడమే ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ లక్ష్యమని సంస్థ డైరెక్టర్ జాష్టి వెంకట మోహనరావు అన్నారు. అమెరికాకు చెందిన ఏకం సంస్థ సహకారంతో పది మంది పేద కుటుంబాలకు స్థానిక ఎఫర్ట్ కార్యాలయంలో నాటుకోళ్ల యూనిట్లను సోమవారం పంపిణి చేశారు. ఒకొక్క కుటుంబానికి ఆసీల్ జాతికి చెందిన నాటు కోళ్లతో పాటు వాటి సంరక్షణకు బాక్సులను అందించారు. రిలయన్స్ సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ మాట్లాడుతూ నాటుకోళ్ల పెంపకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు తమ కుటుంబంలో చిన్నారులకు కోడిగుడ్లను ఇవ్వడం ద్వారా పోషక విలువలు పెంచుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో రిలియన్స్ జిల్లా మేనేజర్, ఎఫర్ట్ సంస్థ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరాహారదీక్ష చేస్తున్న న్యాయ వాదులు

న్యాయవాదుల నిరాహార దీక్ష

ప్రజాశక్తి - చీరాల

స్థానిక కోర్టు భవనం వద్ద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరాహార దీక్షలు చేపట్టారు. ప్రజ్యా వ్యతిరేక భూహక్కుల చట్టం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యాక్ట్ 27 ఆఫ్ 2023 చట్టంతో అధికార దుర్వినియోగం జరుగుతుందని ఆరోపించారు. లోప భూయిష్టమైన చట్టం ద్వారా పేదవాళ్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. న్యాయస్థాన హక్కులను హరించే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు, న్యాయవాదులు హేమంత్ కుమార్, సాయిబాబు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల సిబ్బంది

ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రాంగణ ఎంపికల్లో ఎఐ కంపెనీకి 8 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమ రామకృష్ణారావు సోమవారం తెలిపారు. ఇటీవల ఎఐ కంపెనీ ప్రాంగణ ఎంపికలు బిటెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎం వేణు గోపాలరావు తెలిపారు. 420మంది హాజరు కాగా 8ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రు.2.5లక్షల నుండి రు.4లక్షల వరకు సామర్థ్యంను బట్టి వేతనం, ఇతర సౌకర్యాలు ఇస్తారని ప్రాంగణ ఎంపికల అధికారి నూతలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు. కమ్యునికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే ఉద్యోగాలకు ఎంపికవచ్చని అన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫార్మసి ప్రిన్సిపాల్ వివి నాగేశ్వరరావు, హెచ్ఒడిలు పి హారిణి, కె జగదీశ్ బాబు, సి హరికిషన్, ఎస్ ఇంద్రనీల్, మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి అభినందించారు.

అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శకం

◆ అంబేద్కర్ కాంస్యవిగ్రహ ఆవిష్కరణ ◆ సభలో మంత్రి మేరుగ నాగార్జున, ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి ◆ పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలు

నివాళులర్పిస్తున్న మంత్రి మేరుగ, ఎమ్మెల్యే బలరాం

ప్రజాశక్తి - చీరాల

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలు దేశానికి, పేదల సంక్షేమానికి దిశా, నిర్దేశమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జన, ఎంఎల్ఎ కరణం బల రామకృష్ణమూర్తి, వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. స్థానిక ముక్కోణం పార్కు సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. రూ.30లక్షల పురపాలక నిధులతో పన్నెండున్నర అడుగుల నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అంబేద్కర్ అందరివాడని అన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని అన్నారు. గతంలో రాష్ట్రాన్ని పరిపాలించిన చంద్రబాబు అంబేద్కర్ ఆలోచన విధానాలకు వ్యతిరేకంగా రాజకీయ అధికారాన్ని అడ్డం పెట్టుకొని చట్టాలను చట్టాలుగా మార్చుకొని పరిపాలించారని అన్నారు. అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసిన దాఖలాలే లేవని అన్నారు. నేడు వైసీపీ ప్రభుత్వంలో అంబేద్కర్ ఆలోచన విధానాలతో పరిపాలన అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు అందరూ గర్వపడేలా విజయవాడ పట్టణ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చీరాల ప్రాంతంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నూతన విగ్రహాన్ని ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, ఇన్చార్జి వెంకటేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. తొలుత శిలాఫలకాన్ని ఆవిష్కరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభకు వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు అధ్యక్షత వహించారు. సభలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న మంత్రి మేరుగా నాగార్జున

అక్రమ పట్టాలు రద్దు చేయాలి

- ◆ సిలోన్‌కాలనీ స్థలం ఆక్రమించిన వైసిపి అనుచరులు
- ◆ కోర్టులో విచారణలో స్థల వివాదం
- ◆ రిటైర్మెంట్‌కు ముందు పట్టాలిచ్చిన తహశీల్దారు
- ◆ దళితులకు న్యాయం చేయాలని నిరవధిక దర్నా

ప్రజాశక్తి - చీరాల

శ్రీలంక కాదసీకుల కాలనీలో కొందరు వ్యక్తులు స్థలం ఆక్రమించుకున్న అంశం కోర్టు విచారణలో ఉన్నప్పటికీ రిటైర్మెంట్‌కు కొద్దిరోజులు ముందు తహశీల్దారు అశోక్‌వర్ధన్ ఇచ్చిన పట్టాలు రద్దు చేయాలని కోరుతు కాలనీ వాసులు సోమవారం చీరాల ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరవధిక దర్నాకు కూర్చున్నారు. వేటపాలెంలో రిటైర్డ్ అయిన తహశీల్దారు ఇచ్చిన పట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను ఆర్డీఒ హామీతో సాయంత్రం ఐదు గంటలకు విరమించారు. కాలనీలో ఆక్రమించిన ఆక్రమణ దారులను ఖాళీ చేయాలని, 1996లో హైకోర్టు ఆర్డర్ ఇచ్చిందని, దీనిపై 2016నుండి స్టే కొనసాగుతుందని సిఐటియు నాయకులు పి కొండయ్య పేర్కొన్నారు. లంచాలకు కక్కుర్తి పడి రిటైర్డు తహశీల్దారు అశోక్ వర్ధన్ ఆక్రమణ దారులకు

సిఐటియు ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా

పట్టాలు మంజూరు చేసి వైసిపి ఇన్చార్జి కారణం వెంకటేష్ ద్వారా వైసిపి నాయకులు, దేశాయిపేట మాజీ సర్పంచి కట్ట గంగయ్య మధ్యవర్తితో పట్టాలు ఇప్పించడం విచారకరమని అన్నారు. ఈ సమస్యపై కాలనీవాసులు అనేక సార్లు వెంకటేష్‌ను కలిసి వివరించినప్పటికీ దొంగ పట్టాలు ఇవ్వడం అనుమానాలకు తావిస్తుందని అన్నారు. వైసిపి నాయకులు ఇప్పటికైనా న్యాయబద్ధంగా వ్యవహరించాలని కోరారు. కట్ట గంగయ్య కాలనీ సమస్యపై జోక్యం చేసుకొని గొడవలు సృష్టిస్తు న్నారని ఆరోపించారు. ఆయన వైఖరిపై సెప్టెంబరులోనే ఆందోళన చేశామని, వాస్తవ లబ్దిదారులకు పట్టాలు ఇవ్వకుండా గంగయ్యకు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సిలోన్ కాలనీ స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ణయించి కోర్టుకు సమాధానం ఇవ్వడంలో ఏడాది కాలంగా రెవెన్యూ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రిటైర్డు అయిన తహశీల్దారుపై అనేక ఆరోపణలు పత్రికల్లో వస్తున్నాయని అన్నారు. కాలనీ స్థలంలోని సర్వేనెంబర్ 370, 371లలో ఇచ్చిన 15పట్టాలు రద్దు చేయాలని కోరారు. సాయంత్రం 5గంటల వరకు దీక్ష కొనసాగించడంతో ఐదు గంటలకు ఆర్డీఒ శిభిరం వద్దకు వచ్చి మూడు లేక నాలుగు రోజుల్లో సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని, తహశీల్దారు ఇచ్చిన పట్టాలపై విచారణ చేసి వాస్తవాలు నిగ్గు తేలుస్తామని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. ఆర్డీఒ ఇచ్చిన హామీ మేరకు ఆందోళన తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. నాలుగు రోజుల్లో పరిష్కారం కాకపోతే దీక్షలు తిరిగి కొనసాగిస్తామని కాలనీ వాసులు చెప్పారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎన్ బాబురావు సంఘీభావం తెలిపారు. అక్రమ పట్టాలు రద్దు చేసేవరకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో కాందిశీక కాలనీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శివనాడియన్, సత్తివేలు, కర్ణ, వినోద్, సెల్వరాజ్, అల్లిరాణి, సెల్వి పాల్గొన్నారు.

సర్వర్ పనిచేయక లబ్ధిదారుల అవస్థలు

ప్రజాశక్తి - రేపల్లె

జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ కోసం సర్వర్లు పనిచేయక సచివాలయానికి వెళుతున్న లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ ఆరోపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సచివాలయలవద్ద వేచి ఉన్నప్పటికి రిజిస్ట్రేన్లు అవ్వక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ వేగవంతంగా జరిగేలా కమిషనర్ సమన్వయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న కాలనీలో సమస్యలు తెలుసుకోవడానికి గత 4రోజుల నుంచి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు తాము వెళుతున్న నేపథ్యంలో అనేకమంది లబ్ధిదారులు వాపోతున్నారని తెలిపారు. రోజువారి పనులు చేసుకునే వాళ్ళు 18వ వార్డులో ఉన్న జగనన్న కాలనీ నుండి 4కీలోమీటర్లు దూరంలోని 1వ వార్డు లేదా 2వ వార్డు సచివాలయానికి నడిచివెళ్లి అక్కడ గంటలకొద్ది వేచినా రిజిస్ట్రేషన్ కావడంలేదని తెలిపారు.

మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి మణిలాల్

సర్వర్లు పనిచేయడం లేదని చెబుతున్నట్లు తెలిపారు. పేదలు పనులు మానుకుని సచివాలయాల చుట్టూ తిరిగి ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. పట్టణంలో కొన్ని సచివాలయాలు 5వ వార్డు కమ్యూనిటీ హాల్ పైన 2 సచివాలయలు, పెదకూరకాయలు మార్కెట్ మున్సిపల్ కాంప్లెక్స్ పైన 2 సచివాలయాలు ఉండటంవల్ల మహిళలు, వృద్దులు, అంగవైకల్యం కలిగిన వాళ్ళు సచివాలయాలపైకి ఎక్కలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కె ఆశీర్వాదం, కెవి లక్ష్మణరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - చుండూరు

4వ విడత వైఎస్ ఆసరా చెక్కుల పంపిణీ సభలో వైసిపి ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో వైఎస్సార్ ఆసరా పూర్తిగా అక్క, చెల్లెళ్లకు రుణ మాఫీ చేసినట్లు తెలిపారు. మండలంలో 9661సభ్యులకు వైఎస్సార్ ఆసరా వర్తిస్తుందని తెలిపారు. మండలానికి రూ.9.64కోట్లు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమానికి డ్వాక్రా సిసి ఆంజనేయులు, కనకారావు, ఏపీఎం శాలెం రాజు,

ఆసరా చెక్కులు అందజేస్తున్న వరికూటి అశోక్‌బాబు

జడ్పిటిసి దాట్ల సౌజన్య, ఎంపీపీ జాలాది రూబెన్, సర్పంచ్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ కూరగాయలతో ప్రదర్శన

కూరగాయల ప్రదర్శన

ప్రజాశక్తి - సంతమాగులూరు

ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వస్తుందని ప్రకృతి వ్యవసాయ రైతుల ప్రతినిధి దిండు వెంకట సుబ్బారావు తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయ బృందం కూరగాయలను ప్రదర్శనగా పెట్టి అధికారులకు ఉచితంగా పంపిణీ చేశారు. అధికారులతో పాటు, రాజకీయ ప్రతినిధులు మాట్లాడుతూ వ్యవసాయ దిగుబడులు ఆరోగ్య పంటలపై రైతులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రకృతిలో లభించే గోమూత్రం, ఆవుపేడ, ఆకుల రసాలతోనే పూర్వం మొండి జబ్బులకు సైతం వైద్యులు చికిత్సలు చేసేవారని తెలిపారు. పూర్వీకులు రసాయనిక ఎరువులు లేని పంటలు పండించడం వల్ల ప్రజలు ఆరోగ్య వంతులుగా ఉండేవారని అన్నారు. నేడు రసాయనిక, పురుగు మందులు వాడి అధిక దిగుబడుల కోసం రైతులు చేసే ప్రయత్నాల్లో విచక్షణ లేకుండా రసాయనాలు వాడి ఆర్థికంగా నష్టం పోవడంతో పాటు, అనారోగ్యకరమైన పంట దిగుబడిలను సమాజానికి చేరవేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ప్రోత్సకాహాలు, అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిస్టు వారసత్వాన్ని అందించిన..

మహనీయుడు వెంకటస్వామి

మాజీ రాజ్యసభ సభ్యులు పి మధు

ప్రజాశక్తి-పొదిలి

కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని తాను ఆచరించడమే కాదు తాను నమ్మిన పార్టీకి వారసత్వాన్ని అందించిన ఘనత వెంకటస్వామికి దక్కుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు, సిపిఎం రాష్ట్ర మాజీ రాష్ట్ర కార్యదర్శి పి మధు అన్నారు. సోమవారం మర్రిపూడి మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావు తండ్రి వంకాయలపాటి వెంకటస్వామి సంతాప సభ జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వెంకటస్వామి గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజలను ఐక్యం చేయడంలో ముందుండేవారన్నారు. వెనుకబడిన ప్రాంతంలో జన్మించినా విద్య ప్రాధాన్యతను గుర్తించిన వెంకటస్వామి కుమారుడు శ్రీనివాసరావును ఉన్నత విద్యాభ్యాసం చేయిం చేందుకు కావలి జవహర్ భారతిలో చేర్పించారన్నారు. పార్టీ విభజన అనంతరం విద్యార్థి ఉద్యమ నాయకుడిగా నెల్లూరు జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీనివాసరావు అంచెలం చెలుగా కేంద్ర కమిటీ సభ్యులుగా, నేడు రాష్ట్ర కార్యదర్శిగా ఎదుగుదలలో తన తండ్రి వెంకటస్వామి కృషి, శ్రమతో పాటు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, అక్కచెల్లెళ్ల ప్రోత్సాహం చాలా గొప్పదన్నారు. వృద్ధాప్యంలో వెంకటస్వామికి మనుమ రాలు ఆశాభారతి, ప్రసాద్, మునిమనుమరాలు నక్షత చేసిన సేవలు కమ్యూనిస్టుల నిబద్ధతకు నిదర్శనమన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అప్పట్లోనే భక్తి వ్యక్తిగతమని, రాజకీయం ప్రజాసేవ అని స్పష్టంగా విభజన గీత గీసిన వెంకటస్వామి నేటితరానికి ఆదర్శమన్నారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యు లు పోతినేని సుదర్శన్, సిఐటియు రాష్ట్ర నాయకురాలు పి రోజా, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, పొదిలి మాజీ ఏఎంసీ ఛైర్మన్ యర్రమోతు శ్రీనివాసులు, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు వై సిద్దయ్య, మర్రిపూడి మండల టిడిపి నాయకులు రేగుల వీర నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎం వెంకయ్య, సిపిఎం రాష్ట్ర నాయకులు వై సిద్దయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, ప్రజాశక్తి ఎడిటర్ బి తులసీదాసు, సిఐటియు రాష్ట్ర నాయకురాలు కే సుబ్బారావమ్మ, సిపిఎం ఎన్టీఆర్, బాపట్ల జిల్లా కార్యదర్శులు డివి కృష్ణ, సిహెచ్ గంగయ్య, నెల్లూరు, పల్నాడు, గుంటూరు జిల్లా నాయకులు పి అజయ్ కుమార్, జి వెంకటేశ్వర్లు, జి చలమయ్య, ఎన్ భావన్నారాయణ, సిపిఎం తెలంగాణ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, ఆర్ వెంకట్రాములు, ఎం శోభన్ నాయక్, కె రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, ఎస్‌కె మాబు, ఉసా వెంకటేశ్వర్లు, డి సోమయ్య, వి ఆంజనేయులు, ఐద్వా పల్నాడు జిల్లా నాయకురాలు జి ఉమాశ్రీ, ఐద్వా ప్రకాశం జిల్లా కార్యదర్శి కే రమాదేవి, సిపిఎం నాయకులు జి రమేష్, బి సుబ్బారావు, కె సుబ్బారావు, బి రఘురామ్, ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ ఎంఎల్‌వి ప్రసాదరావు, బ్యూరో ఎస్‌వి బ్రహ్మం, పొదిలి పెద్దచెరువు సాగర్ నీటి స్ఫూర్తి ప్రదాత మాకినేని వెంకట రమణయ్య, సీనియర్ జర్నలిస్టు శ్రీరామ కోటేశ్వరరావు, సిహెచ్ కృష్ణారావు, జనవిజ్ఞాన వేదిక నాయకులు కావూరి రఘుచంద్, పోస్టల్ శాఖ నాయకులు జి శ్రీనివాసమూర్తి, వెంకటస్వామి కుటుంబ సభ్యులు వి ఆశాభారతి, బి ప్రసాదు, నక్షత, గ్రామ మాజీ సర్పంచ్ వంకాయలపాటి వెంకయ్య, సిపిఎం పొదిలి ప్రాంత నాయకులు ఎన్ వెంకటేశ్వరరెడ్డి, పి బాలనర్సయ్య, ఎ శ్రీనివాసులు, ఎంబాదుల్లా, జి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటస్వామి సంస్మరణ సభకు హాజరయిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు

నాన్నకు గుర్తుగా సేవ కార్యక్రమాలు కొనసాగిస్తాం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన తండ్రి వెంకటస్వామి ఎంతో ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానం కలిగిన వ్యక్తి అని అన్నారు. ఆయన నడిచిన కమ్యూనిస్టు ఉద్యమ బాటలో తాము నడిచేలా తీర్చిదిద్దిన స్ఫూర్తి ప్రదాత అన్నారు. ఆయన సేవలకు గుర్తుగా గ్రామంలో ఆయన జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు.

టిడిపిలో చేరిన వారిని కండువా కప్పి ఆహ్వానిస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరిని అభివృద్ధి చేసేందుకు.. మరో అవకాశం ఇవ్వండి: ఉగ్ర

ప్రజాశక్తి-వెలిగండ్ల

కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ఆలోచించాలని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి గ్రామానికి చెందిన 24 కుటుంబాల వారు వైసీపీని వీడి టిడిపిలోకి కనిగిరి అమరావతి క్యాంపు కార్యాలయంలో ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో చేరారు. వీరిని ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత టిడిపిలోకి రావాలని, పార్టీలో వారికి తగిన ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి శూన్యమన్నారు. కనిగిరి అభివృద్ధికి ఐదు ముఖ్యమైన హామీలను చంద్రబాబు దృష్టికి రా కదలిరా కార్యక్రమంలో తీసుకెళ్లగా తప్పక నెరవేరుస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. గుడిపాటిపల్లి గ్రామంలో టిడిపిలో చేరిన వారు అన్నపురెడ్డి కొండారెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, రెడ్డెం శ్రీనివాసరెడ్డి, చేతల వెంకటేశ్వర్లుతో పాటు మరో 20 కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల టిడిపి అధికార ప్రతినిధి గంజి రాజశేఖర్‌రెడ్డి, కేసరి రమణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముక్కు వెంకటేశ్వర రెడ్డి, గోనా బర్నబాసు, గుంటక నరసింహారెడ్డి, దేవా, మనీష్, బాసు సుబ్బారెడ్డి, చెన్నరాజు, నారాయణ బాబు తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్ మహిళా పక్షపాతి: తాటిపర్తి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మహిళా పక్షపాతి అని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పుల్లలచెరువులోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ దేశంలో మహిళా రుణాలను మాఫీ చేసిన ఘనత ఒక్క జగన్‌కే సాధ్యమైందన్నారు. నాలుగో విడతగా మండలంలోని పొదుపు మహిళలకు రూ.2 కోట్ల 4 లక్షల 60 వేల చెక్కులను పంపిణీ చేశారు. మండలంలో తాగునీటి సమస్య ఉన్న మాట వాస్తవమేనని మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి కందుల వెంకటయ్య, మాజీ ఎంపిపి మోర్తాల సుబ్బారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బోగోలు వెంకట సుబ్బారెడ్డి, సర్పంచులు బి ఓబులేష్, టి సత్యనారాయణరెడ్డి, ఏ కోటిరెడ్డి, ఎంపిటిసి ఎల్ రాములు, ఐకెపి ఏసీ లక్ష్మీరెడ్డి, ఏపీఎం నూనె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆసరా చెక్కును పంపిణీ చేస్తున్న దృశ్యం

జగన్‌ను సిఎం చేయడమే లక్ష్యం

నాగార్జునరెడ్డి పరిచయ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాశక్తి-మార్కాపురం

వచ్చే ఎన్నికల్లోనూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకటరాంబాబు అన్నారు. గిద్దలూరు నియోజకవర్గ సమన్వ యకర్తగా నియమితులైన మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డితో గిద్దలూరు నియోజకవర్గ వైసిపి శ్రేణులతో పరిచయ కార్యక్రమం మార్కాపురం సమీపంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ కుందురు నాగార్జునరెడ్డి మార్కాపురం ఎమ్మెల్యేగా నూరు శాతం సక్సెస్ అయ్యారన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల కోసం ప్రభుత్వ మెడికల్ కళాశాలను సాధించిన ఘనత నాగార్జునరెడ్డిదేనని చెప్పారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులను తీసుకువచ్చి నట్లు తెలిపారు. గిద్దలూరు ప్రాంతంలోనూ సేవలు అందించి పేరు తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నాగార్జునరెడ్డి రాజకీయ కుటుంబం నుంచి వచ్చారని, ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి అని అన్నారు. తనను ఆదరించిన విధంగా నాగార్జునరెడ్డిని కూడా గిద్దలూరు ప్రాంత ప్రజలు ఆదరించాలని కోరారు. అనంతరం నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో తమ గురించి ప్రజలకు తెలుసని అన్నారు. ప్రజలతో మమేకం కావడంతో మా తండ్రి కెపి కొండారెడ్డిని మూడుసార్లు సమితి అధ్యక్షులుగా నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఆదరించారన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలోనూ ప్రజల మన్ననలు పొందేలా పని చేస్తామని హామీ ఇచ్చారు. నిత్యం అందుబాటులో ఉంటామని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిద్దలూరు నుంచి పోటీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయం కోసం పని చేద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, గిద్దలూరు ప్రాంత వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అన్నా రాంబాబు


ఆశీర్వదిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

నిశ్చితార్థ వేడుకల్లో మంత్రి నాగార్జున

ప్రజాశక్తి-చీమకుర్తి

వైసిపి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు కుమారుడు పమిడి భానుప్రకాష్ నిశ్చితార్థ వేడుకలు ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పమిడి వెంకటేశ్వర్లు దంపతులు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, చీమకుర్తి సొసైటీ అధ్యక్షుడు జి ఓబులరెడ్డి, వైసిపి మండల నాయకులు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, జె శ్రీనివాసరావు, కె సుబ్బారెడ్డి, కె శేఖరరెడ్డి, బి కోటేశ్వరరావు, ఎ రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మిని అభినందిస్తున్న దృశ్యం

'డిగ్రీ'లో శ్రీసాధన అద్భుత ఫలితాలు

ప్రజాశక్తి-మార్కాపురం

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం సోమవారం విడుదల చేసిన డిగ్రీ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో శ్రీసాధన డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. బికాం కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం నుంచి ఈపూరి ధనలక్ష్మి విశ్వవిద్యాలయం మొదటి ర్యాంకు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్, డైరెక్టర్లు డి.రాజగోపాల్‌రెడ్డి, ఎంవి కృష్ణారెడ్డి, విఆర్‌కె ప్రసాద్, డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, జిఎల్ రమేష్‌బాబులు ప్రతిభ కనబర్చిన ధనలక్ష్మిని అభినందించారు. ఈపూరి ధనలక్ష్మి బికాం విభాగంలో 8.93/10, బిఎస్‌సి ఆనర్స్ కంప్యూటర్ సైన్స్ విభాగం నుంచి షేక్ షాజీదా 8.63/10, వృక్షశాస్త్ర విభాగం నుంచి షేక్ గంటా కరిష్మ 8.13/10ఎస్‌జిపిఎలు సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. కళాశాల విద్యార్థులు 91 శాతం సగటు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

మాట్లాడుతున్న జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ

ఉగ్రను భారీ మెజారిటీతో గెలిపించాలి

ప్రజాశక్తి-పిసిపల్లి: కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని జిల్లా టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. తెలుగు దేశం పార్టీ మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య అధ్యక్షతన పిసిపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడు తూ ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఆరు ప్రణాళికలతో ముందుకు వచ్చారన్నారు. ఈ సందర్భంగా చౌటగోగులపల్లి గ్రామానికి చెందిన 15 కుటుంబాలవారు టిడిపిలో సోమవారం చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింళహారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బోయపాటి సుబ్బారావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య, గడ్డం బాలసుబ్బయ్య, కసిరెడ్డి హనుమారెడ్డి, కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఏనుగంటి నాగేంద్రబాబు, కరణం గంగయ్య, ఉండేల పిచ్చిరెడ్డి, నేరేడుపల్లి సర్పంచ్ పల్లా మల్లిఖార్జున, మూలె సత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజశేఖర్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ రమణమ్మ

లక్ష్యాన్ని ఎంచుకుని చదవాలి

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల్లో మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్‌పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో విజయవాడ కేఎల్ యూనివర్సిటీ మాజీ డైరెక్టర్, మోటివేషనల్ స్పీకర్ రాజశేఖర్ మాట్లాడారు. విద్యార్థులు చదువుకునే సమయంలోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని, ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని అన్నారు. ప్రస్తుత విద్యారంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని అన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్ చేసుకొంటేనే ఉజ్వల భవిత ఉంటుందని గుర్తు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం మనిషి ఎదుగుదలకు పనికొచ్చే వాటిని నేర్చుకొని భవితకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఆత్మవిశ్వాసంతో మిగిలిన విద్యార్థులతో నిత్యం పోటీ పడుతూ అనుకున్న గమ్యాన్ని చేరాలని అన్నారు. తల్లి, దండ్రులు, ఉపాధ్యాయుల కలల సాకారానికి నిరంతరం శ్రమించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమణమ్మ, సేవా సంస్థ ప్రతినిధులు నాగ వీరభద్రా చారి, బ్రహ్మారెడ్డి, సుందరరావు, ఏకాంబరేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందజేస్తున్న వెంకటేశ్వరరావు, నిర్మల

సృజనాత్మకత కోసమే విజ్ఞాన ప్రదర్శన

ప్రజాశక్తి బాపట్ల

విద్యార్థుల్లో సృజనాత్మకతకు పదును పెట్టి, నేటి బాలలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషిచేస్తుందని జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో గుంటూరు ఉర్దూ పాఠశాల్లో నిర్వహించిన ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాకు చెందిన నాలుగు ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 18న చిత్తూరులో జరిగే రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేశారు. రాష్ట్రస్థాయికి ఎంపిక చేసిన నాలుగు ప్రాజెక్టులను రూపొందించిన బాల శాస్త్రవేత్తలను, గైడ్ టీచర్లను డిఇఒ కె నారాయణరావు అభినందించారు. బల్లికురవ జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని సంపతి అమూల్య, ఇంకొల్లు మండలం పావులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని చరితనగుండ్ల అమూల్య, వేమూరు మండలం జంపని జెడ్‌పి హై స్కూలు విద్యార్థిని చదువుల సింధు, అద్దంకి శ్రీప్రకాశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎల్లల వైష్ణవి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు సాదిక్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో మరమ్మతులు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఒ కె మృత్యుంజయబాబు తెలిపారు. ఆయన విలేకరులతో సోమవారం మాట్లాడారు. మండలంలోని 21గ్రామాల్లో 49పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 39,020మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉందని చెప్పారు.ం

నేడు 'వైఎస్ఆర్ ఆసరా' పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

చెరుకూరులో వైఎస్ఆర్ ఆసరా 4వ విడత చెక్కులు వైసిపి ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ నేడు అందజేస్తారని కార్యదర్శి తెలిపారు.

మెదరమెట్ల : కొరిశపాడు మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ స్థానిక మార్కెట్ యార్డ్ నందు 1071 సంఘాల్లోని 10557మంది సభ్యులకు రూ.8.48కోట్ల విలువైన చెక్కులు వైసీపీ ఇన్చార్జ్ పి అనిమిరెడ్డి ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

షర్మిలను విమర్శించే స్థాయి లేదు

నోరు అదుపులోకి పెట్టుకోవాలని కాంగ్రెస్ హెచ్చరిక

ప్రజాశక్తి - బాపట్ల

షర్మిల పట్ల అవహేళనగా మాట్లాడితే తాట తీస్తామని, షర్మిల వ్యాఖ్యలపై కోన రఘుపతి చేసిన విమర్శలపై కాంగ్రెస్ అధ్యక్షులు దోనేపూడి దేవరాజు మండిపడ్డారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను విమర్శించే స్థాయి రఘుపతికి లేదని అన్నారు. ఈనెల 7న బాపట్లలో రోడ్ షోకు వచ్చిన షర్మిలపై రఘుపతి వ్యాఖ్యలను ఖండించారు. స్థానికంగా జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ పాలనలో జరుగుతున్న అవినీతిపై షర్మిల చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదాని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె కాకపోయి ఉంటే బాపట్ల దాటి వెళ్లేది కాదని వ్యాఖ్యానించడం రఘుపతి దిగజారుడు తనానికి నిదర్శనమని అన్నారు. ఆయన వ్యాఖ్యలను వెనక్కి

సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు దోనెపూడి దేవరాజు

తీసుకోవాలన్నారు. వైసీపీలో కోన రఘుపతికి టికెట్ ఇప్పించింది షర్మిల కాదాని గుర్తు చేశారు. ప్రభుత్వంలో పదవులు అనుభవిస్తున్న ఆయనకు అప్పట్లో షర్మిల టికెట్ ఇప్పించకపోతే పరిస్థితి ఏంటనేది గుర్తు చేసుకోవాలని అన్నారు. రఘుపతి తండ్రి కోన ప్రభాకరరావు మూడుసార్లు కాంగ్రెస్‌లోనే ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. అవన్నీ మర్చిపోయి కాంగ్రెస్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. షర్మిల పట్ల అవహేళనగా మాట్లాడితే తాట తీస్తామని హెచ్చరించారు. భజన బృందాన్ని పెట్టుకుని అవాకులు చవాకులు పేలితే సహించి లేదన్నారు. తము తలచుకుంటే నువ్వు బ్రిడ్జి కూడా దాటవనేది గుర్తుపెట్టుకోవాలని అన్నారు. అవినీతి చిట్టా బయటపెడతామని అన్నారు. అధికారం కేవలం అరవైరోజులే ఉంటుందని, ఆ తర్వాతమీనీ మొహం చూసే వారే ఉండరని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు పఠాన్ రాజేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకరరెడ్డి, మాజీ కౌన్సిలర్ బక్కా రోశయ్య, కాంగ్రెస్ నాయకులు బన్నీ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు దండు రేణుక పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

10వ తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా విద్యా ప్రమాణాలు తగ్గకుండా ముందుకెళ్లాలని బాల భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ ఒంటెద్దు అంజిరెడ్డి తెలిపారు. పుట్టావారిపాలెం సమీపంలోని పాఠశాల ఆవరణలో 2023లో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు సభ వల్లెపు వెంకటరావు అధ్యక్షతన సోమవారం నిర్వహిం చారు. సభలో 2023లో 10వ తరగతిలో 578మార్కులు సాధించిన విద్యార్థి కొణిజేటి బాల పూర్ణచంద్రశేఖర్‌కు రూ.10వేల నగదు ప్రోత్సాకాన్ని పాఠశాల డైరెక్టర్ ఓ అంజిరెడ్డి, కరస్పాండెంట్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లు, పాఠశాల చైర్మన్ అర్వపల్లి రత్తయ్య అందజేశారు. 554మార్కులు సాధించిన జె అభిలాష్‌కు రూ.7వేలు, 547మార్కులు సాధించిన ఎస్ నాగప్రసన్నకు రూ.5వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. మిగతా విద్యార్థు లను మెమెంటోలతో సత్కరించారు. సభలో డైరెక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ బాల భారతి ఉన్నత పాఠశాల 2016లో స్థాపించినప్పటి నుండి వరుస విజయాలతో దూసుకెళుతున్నట్లు చెప్పారు.

నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్న డైరెక్టర్ అంజిరెడ్డి

విద్యార్థులు, తల్లిదండ్రుల విశ్వాసాన్ని పొందిందని అన్నారు. నిజాయితీతో అత్యుత్తమ విద్యా విలువలతో నడుపుతున్న ఏకైక విద్యాసంస్థని అన్నారు. తమ పాఠశాల్లో విద్యారంగం మార్పులను దృష్టిలో ఉంచుకొని మంచి ఆశయంతో 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఒలంపిక్ యాడ్, ఐఐటి ప్రోగ్రాం మొదలు పెట్టినట్లు తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అర్వపల్లి రత్తయ్య, కరస్పాండెంట్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐఎఫ్‌టియు నాయకులు

16న గ్రామీణ భారత్ సమ్మె

ప్రజాశక్తి - వేటపాలెం

కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని ఏఐఎఫ్‌టియు న్యూ ఆధ్వర్యంలో సోమవారం చిన్నబజార్ సెంటర్లో సమావేశం నిర్వహించారు. సమావేశానికి పింజల భూషణంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపి రైతు కూలి సంఘం నాయకురాలు ఎస్ లలిత కుమారి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని చెప్పి రద్దు చేయట్లేదని అన్నారు. కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం పట్ల ఆక్షేపించారు. కార్యక్రమంలో వార్తి కోట సుబ్బారావు, ఐ విజయసారథి, టి కృష్ణారెడ్డి, ప్రజా గాయకుడు షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

స్మార్ట్ డిజిటల్ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నాగులపాలెంలోని నాగుబడి రంగయ్య, అప్పమ్మ బదిరుల పాఠశాల్లో రోటరీ క్లబ్, హైదరాబాద్ డెక్కన్ అనుబంధ సంస్థ డేర్ ప్రాజెక్ట్ సహకారంతో స్మార్ట్ డిజిటల్ తరగతి గదిని సోమవారం ప్రారంభించారు. రూ.2.15లక్షల విలువైన పరికరాలనకు రూ.1.15లక్షలు హైదరాబాద్ డెక్కన్ సంస్థ అందించారు. డెక్కన్ క్లబ్ గతంలో పబ్లిక్ టాయిలెట్స్ కు రూ.1.15లక్షలు అందించారు. ఈసందర్భంగా పిడిజి తాళ్ల రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ గ్రామ వికాస్‌లో భాగంగా నాగులపాలెం అర్‌సిసి సేవలను కొనియాడారు. డిఙఒ కె శరత్ చౌదరి మాట్లాడుతూ మూగ, చెవిటి విద్యార్థులకు ఆధునిక విద్యా బోధనకు ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. డేర్ ప్రాజెక్ట్ చైర్మన్ త్రిపురనేని మురళి మాట్లాడుతూ భవిష్యత్తులో కంప్యూటర్స్ కూడా స్కూలుకు

డిజిటల్ తరగతి గదిని ప్రారంభిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

అందజేయగలమని తెలిపారు. ఎంఇఒ పి వెంకట్రామయ్య మాట్లాడుతూ ఫిజికల్ చాలెంజ్ విద్యార్థులకు అవసరమైన ప్రత్యేక శిక్షణను ఉపాధ్యాయులు ఇవ్వాల్సిందిగా కోరారు. క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, కోశాధికారి కోమటి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో అనగాని శివప్రసాద్

టిడిపితోనే ప్రజల భవిష్యత్

ప్రజాశక్తి - రేపల్లె

టిడిపితోనే ప్రజలకు భవిష్యత్ ఉంటుందని టీడీపీ నాయకులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. మండలంలోని పెనుమూడి, రావి అనంతవరం గ్రామాల్లో సోమవారం బాబు షురిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సంక్షేమ పథకాలైన ఉచిత బస్సు ప్రయాణం, 3గ్యాస్ సిలిండర్లు, తల్లి వందనం కింద ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు, ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1,500 ఇవ్వనున్నట్లు తెలిపారు. అన్నదాత పథకం ద్వారా ఏడాదికి రూ.20వేలు, ఇంటికొకరికి కుళాయిలు, నిరుద్యోగ భృతి ప్రతినెలా రూ.3వేలు ఉద్యోగం వచ్చే వరకు అందిస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. పూర్ టు రిచ్ పథకం, బీసీ సంరక్షణ చట్టం తదితర పథకాల గురించి వివరించారు. బటన్ నొక్కి ప్రజల నెత్తిన పన్నుల బాదుడు చేస్తున్న సిఎం జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఓటు బటన్ నొక్కి గద్దె దింపాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జీవి నాగేశ్వరరావు, పంతాని మురళీధరరావు, రామాంజనేయులు, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - యద్దనపూడి

యద్దనపూడి గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సోమవారం 4వ విడత ఆసరా చెక్కు పంపిణీ నిర్వహించారు. ఏపిఎం వెంకట్రావు అధ్యక్షత వహించారు. సభలో వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల మహిళలను అభివృద్ధి చేసేందుకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటే పేదల కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు రుణమాఫీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శివ సుబ్రహ్మణ్యం, తహశీల్దారు నాగరాజు, ఏసి లక్ష్మణచారి, మండల సమాఖ్య అధ్యక్షురాలు అనంతలక్ష్మి, సిసిలు మహేష్, జయరామిరెడ్డి, విఒఎ లు డి.విజయమ్మ,

చెక్కు అందజేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్

నందిని, సీత, జెడ్‌పిటిసి లక్ష్మీ నారాయణమ్మ, యద్దనపూడి సర్పంచ్ వి రేణుకా, వైసిపి నాయకులు రాంబాబు, ఆర్ వేణు, బాల కోటేశ్వరరావు, సన్నేబోయిన వెంకటప్పయ్య, కె వీరాంజనేయులు, జి వెంకటరావు, బసివిరెడ్డి, వీరారెడ్డి, రావి రవి, ఎ శ్రీను, యద్దనపూడి ఎస్ఐ నాగశ్రీను, అధికారులు, స్వయం సహాయ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా లేఅవుట్లు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గ్రామం ప్రక్కగా జాతీయ రహదారి 216ఏర్పాటు చెయ్యటంతో రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఒక్క సరిగా పంట భూములను లే అవుట్లుగా మార్పు చేస్తున్నారు. పంట పండే భూమిని పూడ్చటానికి ముందుగా ల్యాండ్ కన్వర్షన్ పొందాల్సి ఉంది. సంభంధిత అధికారులు భూమిని పరిశీలించి తగిన నిభందనల ప్రకారం ల్యాండ్ కన్వర్షన్ ఫీజు చెల్లించిన అనంతరం ప్రభుత్వ నుండి అన్ని అనుమతులు పొందిన తదుపరి భూమిని పుడ్చాల్సి ఉంటుంది. లేఔట్ వేసే భూమిలో పంచాయతీ అనుమతి తీసుకుని నిబంధనల ప్రకారం ప్రతి ఎకరాకు పదిసెంట్ల భూమిని ప్రజా అవసరాల కోసం కేటాయించాల్సి ఉంది. అంతేకాక సిఆర్‌డిఏ పరిమితులకు అనుగుణంగా రహదారులు, మురుగు నీటి పారుదల సౌకర్యం, తదితర వసతులతో ఏర్పాటు చెయ్యాల్సి ఉంది. కానీ ఇలాంటివేమి లేకుండానే యాదేచ్చగా అక్రమ లేఔట్ వేస్తున్నప్పటికి సంభంధిత అధికారులు పట్టి పట్టనట్లుగా వ్యవహారిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు పొందటానికి అధిక ఖర్చు అవుతుందనే దృక్పదంతో నిర్వాహకుల నుండి అధికారులకు మామూళ్ల పుచ్చుకుని లేఔట్ వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

భట్టిప్రోలులో నిర్మాణంలో ఉన్న అక్రమ లే అవుట్

భూముల ధరలకు రెక్కలు

ప్రకాశం జిల్లా త్రోవగడ్డ నుండి తూర్పుగోదావరి జిల్లా కత్తిపూడి వరకు నిర్మించిన 216జాతీయ రహదారి నిర్మాణంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. సాధారణంగా ఎకరా రూ.30లక్షల నుండి రూ.50లక్షల వరకు పలుకుతూ ఉంటుంది. కానీ జాతీయ రహదారి నిర్మాణంతో ఒకసారిగా రహదారి ప్రక్కన ఎకరం భూమి రూ.3కోట్ల నుండి రూ.4కోట్లు, రహదారికి కొంచెం దూరంగా ఉంటే రూ.కోటి నుండి రూ.2కోట్ల చొప్పున ధరలు పలుకుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండటంతో వైసీపీ పట్ల నెలకొన్న వ్యతిరేకత కారణంగా టిడిపి, జనసేన పొత్తుతో టిడిపి అధికారం చేపడుతుందని, ఏపీ రాజధాని అమరావతి నిలబడుతుందనే ప్రచారంతో భూముల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. భట్టిప్రోలు, ఐలవరం ప్రాంతాల్లో నివేశన స్థలాలకు గజాల చొప్పున ప్రభుత్వ నిర్దేశించిన ధర ఎకరా రూ.90లక్షల నుండి రూ.కోటి వరకు రిజిస్ట్రేషన్ ఫీజులు కూడా పెరగటంతో ఈ ప్రాంతంలో భూముల ధరలు పెరిగినట్లుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు. వీటన్నిటి దృష్ట్యా అక్రమంగా లేఔట్ ఏర్పాటు చేస్తున్న వాళ్ల ప్రభుత్వానికి అందవలసిన సొమ్ముకు కోతపడుతుంది అనటంలో అతిశయోక్తి లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి అనుమతులు లేని అక్రమ లేఔట్లపై కొరడా ఝుళిపించాలని ప్రజలు కోరుతున్నారు.

సైన్స్ జాతాలో జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు

సైన్సు కళాజాతా

ప్రజాశక్తి - చిన్నగంజాం

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాల్సిన అవసరాన్ని ఉపాధ్యాయులు చెప్పారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి సైన్స్ కళాజాత నిర్వహించారు. జెవివి ఆధ్వర్యంలో ఈనెల 5నుంచి 18వరకు శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు 2000కిలోమీటర్లు ప్రజల కోసం, ప్రగతి కోసం, పర్యావరణం కోసం, ప్రజాస్వామ్యం కోసం, లౌకికవాదం కోసం సైన్స్ అనే నినాదాలతో మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు జెవివి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి మురళీధర్ అన్నారు. పాటల రూపంలో అవగాహన కల్పిస్తున్నట్లు జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు అన్నారు. కార్యక్రమంలో జెవివి మండలం అధ్యక్షులు ఎస్ నరసింహారావు, హెచ్‌ఎం డి రత్నకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - శింగరాయకొండ

ప్రజల భూహక్కును కాలరాసే ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కె నాంచార్లు, జిల్లా కార్యదర్శి ఎన్ నాగరాజు కోరారు. యాక్ట్‌ను రద్దు చేయాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారు భవానీ శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు వైవి బాబూరావు పాల్గొన్నారు.

ఆనందబాబు విస్తృత పర్యటన

ప్రజాశక్తి - వేమూరు

అమర్తలూరుకు చెందిన టిడిపి నాయకులు యాజలి వెంకటేశ్వరరావు కుమారుని వివాహ వేడుకలకు, పెదపూడి గ్రామానికి చెందిన గాజులవర్తి చిన్నా కుమారుని వివాహం, చిన్నపరిమి గ్రామానికి చెందిన చొప్పర జయరావు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను మాజీ మంత్రి నక్క ఆనందబాబు ఆశీర్వాదించారు. కీస్కిందపాలెంకు చెందిన టిడిపి నాయకులు పులివర్తి చిన ఆనందం ఇటీవల పాము కాటుకు గురై డివిసి వైద్య శాల్లో చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించారు.

విభజన హామీలపై అఖిలపక్షం

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్ర ప్రత్యేక హెూదా, విభజన హామీలు సత్వర సాధన కోసం సిఎం నేతృత్వంలో అఖిలపక్షం ఏర్పాటు చేయాలని కోరుతూ సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు సోమవారం స్పందనలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. బోయిన సూరిబాబు, కాండ్రు శరత్ కుమార్, మోర్ల చిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లపై.. చేతులెత్తేసిన రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి - శింగరాయకొండ

హెచ్చరించాల్సిన అధికారులు జేబులు నింపుకొని తమకేమి సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీలో ఊళ్లపాలెం రోడ్డులో జగనన్న కాలనీ ఏర్పాటు చేశారు. దీంతో రియల్ వ్యాపారం పుంజుకుంది. వైసిపి నాయకులు అధికారం తమదేకదా అడిగేదెవరంటూ ప్రభుత్వ, ప్రైవేటు భూములను కొనుగోలు చేసి రియల్ వ్యాపారం ప్రారంభించారు. కందుకూరు, ఒంగోలు, చీమకుర్తి , దర్శి, పొదిలి ప్రాంతాలకు చెందిన వైసిపి నాయకులు రియల్ వ్యాపార రంగంలోకి దిగారు. పట్టా, రిజిస్ట్రేషన్ భూముల కొనుగోలు చేసుకుని ఎలాంటి అనుమతులు లేకుండా రాళ్ల పాతేసి గ్రావెల్ తోలేసి అందంగా తీర్చిదిద్ది ప్లాట్లు విక్రయిస్తున్నారు. లాండ్ కన్వర్షన్ చేయకుండానే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రెవెన్యూ అధికారులు అడ్డగోలుగా అనుమతులు ఇచ్చేశారు. దీంతో పంచాయతీ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అనుమతి వెంచర్లలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా అధికారులు అక్రమ లేఅవుట్లపై దష్టి సారిస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

గొట్టిపాటికి వెంపరాల గ్రామస్తుల మద్దతు

ఎంఎల్ఎ గొట్టిపాటి రవితో వెంపరాల గ్రామ ఎస్‌సిలు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని వెంపరాల గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన పలువురు అడ్డరోడ్డులోని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో కలిసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మున్నంగి బాబురావు, మున్నంగి నాగేసు, గరిగల అంకయ్య, గరిగల డేవిడ్, గరిగల అబ్రహం, ఆనందరావు, డేవిడ్, ఎడ్లపల్లి నగేష్ బాబు, మందా దేవసహాయం పాల్గొన్నారు.

వేమూరు : చుండూరు మండలం మండూరు గ్రామ వైసిపీ నుండి 30కుటుంబాలు టిడిపిలో సోమవారం చేరారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు వారికి టిడిపి కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. గ్రామానికి చెందిన జొన్నకూటి సాంబశివరావు, రెడ్డి ధనుంజయ, తాడిశెట్టి బాబు, గుండాల వెంకటేశ్వర్లు, దర్శి సంసోను, దేవి రెడ్డి మల్లికార్జునరావుతో పాటు 30కుటుంబాలకుపైగా వైసీపీ నుండి టిడిపిలో చేరటం అభినందనీయమని పేర్కొన్నారు.

సంతమాగులూరు : బల్లికురవ మండలం గొర్రెపాడుకు చెందిన 60కుటుంబాలు, అద్దంకి మండలం వెంపరాల ఎస్సీ కాలనీకి చెందిన పలువురు మండలంలోని అడ్డరోడ్డులోని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో కలిసి తమ సంఘీభావాన్ని తెలిపారు.

చెరుకుపల్లి : మండలంలో బాబు షఉరిటీ, భవిష్యత్తు గ్యారంటీ పథకాలపై సోమవారం విస్తృత ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో వివరించారు. మండలంలోని ఆరుంబాక పంచాయతీలోని కామినేని వారిపాలెం, ఆరుంబాక హరిజనవాడ ప్రాంతాల్లో ఆరు పథకాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పూషడపు కుమారస్వామి, ఎంఆర్‌కె మూర్తి, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, నాగుల పున్నారావు పాల్గొన్నారు.

వైసిపి వాళ్లకే వైసిపి కండువాలు కప్పారు

ప్రజాశక్తి - పంగులూరు

వైసిపి కండువాలు కప్పుకున్న వాళ్లంతా వైసిపికి చెందిన వారేనని, వారిలో టిడిపి వాళ్ళు ఎవరూ లేరని టిడిపి కశ్యాపురం గ్రామ అధ్యక్షుడు దూళిపాళ్ల రాజేష్ తెలిపారు. గ్రామంలో టిడిపికి చెందిన 50కుటుంబాలు వైసిపి ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి సమక్షంలో వైసిపి కండువాలు కప్పుకున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. అది ఫేక్ న్యూస్ అని అన్నారు. కండువాలు కప్పించుకున్న వాళ్లలో ఆరుగురు మాత్రమే తమ గ్రామస్తులు ఉన్నారని, వాళ్లు కూడా వైసీపీకి చెందిన వాళ్ళని తెలిపారు. ఇప్పటివరకు ఆ ఆరుగురు వైసీపీ నాయకుడు మాజీ ఇంచార్జి బాచిన కృష్ణ చైతన్యతో తిరిగేవారని, ఇప్పుడు వాళు కొత్తగా వచ్చిన హనిమిరెడ్డి వైపు వెళ్లారని చెప్పారు. టిడిపి వైపు నుంచి ఏ ఒక్క కార్యకర్త ఇతర పార్టీలోకి వెళ్లలేదని, వెళ్లరని చెప్పారు.

బిబిహెచ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వేటపాలెం

ఒంగోలు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఈనెల 12న ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక బిబిహెచ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సభలో కళాశాల ప్రిన్సిపల్ జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో తమ కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి మంచి పేరు తెచ్చారని అభినందించారు. బికామ్ ఆనర్స్ నందు డి సాయి రిషిత, జి సుమంత్, జి వెంకట్, ఎ అలేఖ్య, బిఎ ఆనర్స్ నందు ఎం తనుష్, జి లతామాధురి, బిఎస్సి ఆనర్స్ నందు డి సుమన్, జి కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఎం హేమసుందరరావు, డీజే సంజీవ్, జి హరీశ్, ఆర్ రాధాకృష్ణ, టి సుబ్బారావు, ఎం వంశీ పాల్గొన్నారు.

గిడ్డంగుల్లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

గిడ్డంగులను సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి - బాపట్ల

రైతు పండించిన ధాన్యాన్ని గిడ్డంగుల్లో ఏ విధంగా నిలువ చేసుకోవాలనే అంశంపై వ్యవసాయ విద్యార్థులకు అవగాహనకు ఆహార సంస్థ గిడ్డంగులను సోమవారం సందర్శించినట్లు అసోసియేట్ ప్రొఫెసర్ కె సుశీల తెలిపారు. గిడ్డంగుల నిర్వహణ, ధాన్యం నిలువపై ఏపీ స్టేట్ వేర్ హౌస్ ఇన్‌చార్జ్ ఎల్‌సి .శ్రీనివాసరెడ్డి వివరించారు. ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు, రాయతీలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిలబస్‌లో భాగంగా ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం గిడ్డంగుల వద్దకు విద్యార్థులను తీసుకు వచ్చినట్లు తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ వి సీతారాంబాబు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో మంత్రి సురేష్

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - శింగరాయకొండ

మండలంలోని ఊళ్లపాలెం, దేవలంపాలెం, పల్లెపాలెం బీసీ కాలనీకి చెందిన పలువురు పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. అవనిగడ్డ పున్నయ్య, అవనిగడ్డ వెంకట్రావు. టిడిపి ఫిషరీస్ సొసైటీ ప్రెసిడెంట్ సుబ్బారావు, సంకే నాగరాజు, గొల్లపోతు నారాయణ, గొల్లపర్తి సుబ్బారావు, అవనిగడ్డ శ్రీను చేరారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, వైసిపి వైద్యవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, ఊళ్లపాలెం వైసిపి నాయకులు పాకనాటి సుబ్బారెడ్డి, ఉప సర్పంచి కాళహస్తి వెంకారెడ్డి పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన కస్యాపురం గ్రామస్తులు

పంగులూరు : కస్యాపురం గ్రామం టిడిపికి చెందిన 50 కుటుంబాలు వైసిపిలో చేరారు. మాజీ సొసైటీ అధ్యక్షులు జాగర్లమూడి ఎల్లమందరావు, రేణింగవరం సర్పంచి భూమా హరిప్రసా దరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి ఇన్చార్జ్ పానెం చిన్న హనీమిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో చెరుకూరి కోటేశ్వరరావు, తెలగతోటి జాన్ బాబు ఉన్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి - కారంచేడు

మండలం జరుబులవారిపాలెం వెటర్నరీ అసిస్టెంట్‌గా సచివాలయంలో పనిచేస్తున్న గురవయ్య అనే ఉద్యోగిపై దాడి చేసినవారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కొడవలివారిపాలెం శనివారం వెళుతుండగా ఆ గ్రామంలో రోడ్డుకు అడ్డుగా నీటిపారుదల కోసం పైపులైన్లు వేసి ఉండటంతో బైకుపై వాటిని దాటుకొని వెళ్లాక వివాదం చోటుచేసుకుంది. అక్కడే ఉన్న పలువురు వ్యక్తులు దూషించి పైపులు ఎందుకు దాటి వెళ్లారని దాడి చేసి తీవ్రంగా కొట్టడంతో వైద్యశాలకు వెళ్లి, అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడికి కారణమైన ముగ్గురు వ్యక్తులతోపాటు మరి కొంత మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయం

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

పేదరిక నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. జరుగుమల్లి మండలం నర్సింగోలు వావిలేటిపాడులో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలకు సోమవారం ప్రారంభోత్సవం చేశారు. నర్సింగోలులో మాజీ జడ్‌పిటిసి దివంగత పాటిబండ్ల జయ బాబు విగ్రహానికి పూలమాలలు వేసే నివాళ లర్పించారు. జయబాబు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం నూతనంగా సచివాలయ భవనం, వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. అనంతరం రూ.2.75 కోట్లతో చేపడుతున్న వావిలేటిపాడు– జమ్ములపాలెం రోడ్డు

శంకుస్థాపనలో మంత్రి సురేష్

నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సచివాలయాల ఇంటిగ్రేడింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యతోపాటు వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో సిఎం జగన్ పనిచేస్తున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా కొండపి నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడినట్లు తెలిపారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు సిఎం తనను కొండపికి పంపినట్లు తెలిపారు. కొండపి నియోజక వర్గ ప్రజలు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బెల్లం నిర్మల పంచాయతీరాజ్ ఎస్ఇ కొండయ్య, డిఇ రవికుమార్, ఎఇ కోట శ్రీహరి, షేక్ షరీఫ్ , జె గోపి. ఎంపిడిఒ జలజాక్షి , మాజీ ఎంపిపి బెల్లం సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షుడు బత్తిన మదనమనోహర్, జెసిఎస్ కన్వీనర్ తానికొండ రామచంద్రరావు, ఎంపిటిసి పాటిబండ్ల భవాని, సర్పంచులు రామ్మూర్తి, నాగినేని భాస్కర్, ఏజర్ల అక్కయ్య, పల్లా అనురాధ దుంపా అనిల్ కుమార్ రెడ్డి, కనపర్తి శేషారెడ్డి , పున్నారావు సురేష్, సుబ్బారెడ్డి, శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

అన్ని వసతులతో జగనన్న కాలనీలు : బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఇంటిస్థలాల మ్యాప్‌ను పరిశీలిస్తున్న బాలినేని

అన్నీ రకాల వసతులతో జగన్న అర్బన్ హౌసింగ్ కాలనీలు ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఒంగోలు నగరంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు వెంగముక్కపాలెం వద్ద ఏర్పాటు చేస్తున్న లే అవుట్‌ను బాలినేని సోమవారం పరిశీలించారు. లే అవుట్‌కు సంబంధించిన స్కెచ్‌లను పరిశీలించారు. భూమి చదును కు సంబంధించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వెంగ ముక్కపాలెంలో 191 ఎకరాల భూమిలో పేదలకు పట్టాలు ఇచ్చేందుకు లే అవుట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో 8,547మందికి పట్టాలు ఇచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ఇంకా కొంత మందికి అక్కడే పట్టాలు ఇచ్చేందుకు భూ సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆపనులు కూడా త్వరలోనే పూర్తి అవుతాయని తెలిపారు. మొత్తం నగర పరిధిలో 25వేల మంది పేదలకు ఈనెల 25వతేది లోపు ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే వెంట మేయర్ గంగాడ సుజాత, నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ కె.వెంకటేశ్వర్లు, వైసిపి నగర కన్వీనర్ కఠారి శంకర్ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

కడలూరు బోట్లు ఆపలేని వారికి ఓట్లు అడిగే హక్కు లేదు : స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

కడలూరు నుంచి పెద్ద బోట్లు వచ్చి ఇక్కడి మత్స్య సంపదను దోసుకెళ్లుతుంటే ఆ బోట్లను ఆపే దమ్ము వైసిపి నాయకులకు లేదని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శింగరాయకొండ మండలం పాకల గ్రామపంచాయతీ పరిధిలోని చెల్లమ్మ గారి పట్టపాలెంలో బాబుష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు ఎమ్మెల్యే స్వామికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కడలూరు బోట్లను ఆపే దమ్ములేని వైసిపి మత్స్యకారుల ఓట్లు అడిగే అర్హత కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ట, సర్పంచి సైకం చంద్రశేఖర్, బత్తుల రాజగోపాల్ రెడ్డి , కనిగిరి వెంకటేశ్వర్లు, సుదర్శి ప్రసాద్ రావు, శీలం చంటి, గౌస్, వేల్పుల వెంకటరావు, వాయిల తిరుపతి, కొండలు తదితరులు పాల్గొన్నారు.

14న మాగుంట పర్యటన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈనెల 14న పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ఒంగోలులో స్థానికంగా నిర్వహించే కార్యక్రమాలకు హాజరవుతారు. 11.30 గంటలకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం ఐదు గంటలకు ఒంగోలులో స్థానికంగా జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. సాయంత్రం 6 గంటలకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

తహశీల్దారుగా సుధాకర్‌రావు

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరు తహశీల్దారుగా సుధాకర్‌రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలుంటే తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులోఉంటానని తెలిపారు.

నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

డిటికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మిచౌంగ్ తుఫాను ప్రభావంతో గతేడాది డిసెంబరు 3,4 తేదీల్లో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకునష్ట పరిహారం అందించాలని కోరుతూ రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ ఎన్. జయలక్ష్మికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జె.జయంతి బాబు మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో మిర్చి, పొగాకు, మినుము తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. జిల్లా కలెక్టరు దినేష్ కుమార్ మండలంలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. వెంటనే దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేసి నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా సంక్రాంతి లోపు నష్టపరిహారం అందిస్తామని ప్రకటించినట్లు తెలిపారు. అయినప్పటికీ నేటికీ నష్ట పరిహారం అందించలేదన్నారు. గతేడాది రబీ పంటలకు సంబంధించిన బీమా పరిహారం నవంబరులో చెల్లిస్తామని చెప్పినా ఇప్పటికీ చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం ,బీమా పరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మారెళ్ళ వెంకట్రావు, జి.బసవ పున్నయ్య, కౌలు రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీకాంత్ రైతులు కొప్పర్తి శ్రీను, దాసరి ఆంజనేయులు, పి.యోనా, బాబు, సంజీవరావు పాల్గొన్నారు.

ప్రజల సహకారం మరవలేను : ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌పిని సన్మానిస్తున్న అధికారులు

ప్రజలు, పోలీస్ యంత్రాంగం సహకారం మరవలేనని ఎస్‌పి మల్లిక గర్గ్ తెలిపారు. సాధారణ బదిలీలలో భాగంగా అన్నమయ్య జిల్లాకు వెళ తున్న సందర్భంగా మల్లిక గర్గ్‌కు పోలీసు అధికారులు ఆత్మీయ వీడ్కోలు పెరేడ్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పిని గజమాలతో సత్కరించారు. తొలుత పెరేడ్ కమాండర్ నుంచి గౌరవవందనం స్వీకరించారు. పెరేడ్ పరిశీలన అనంతరం ప్లటూన్ ల వారీగా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసు కవాతు వాహనం లో పెరేడ్ గ్రాండ్ నుంచి క్యాంపు ఆఫీస్ వరకూ ఎస్‌పిని ఓపెన్ టాప్ జీపుపై ఊరేగించి పూల వర్షం కురిపించారు. జీపును జిల్లా అధికారులు, పోలీసులు తాళ్లతో లాగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ 2 సంవత్సరాల 7 నెలల కాలంలో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి పోలీస్ అధికారులు, సిబ్బంది అందించిన సహకారం అభినందనీయమన్నారు. హోంగార్డు స్థాయి నుంచి అదనపు ఎస్‌పి వరకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. బదిలీలు సర్వసాధారణమని అయినా అందరిని వదిలి వెళ్లడం బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. రెండు సంవత్సరాల 7 నెలల పాటు సహకరించిన కలెక్టర్ దినేష్ కుమార్, ప్రజలకు, పాత్రికేయులకు, ఇతర శాఖల అధికారులు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, అదనపు ఎస్‌పి (క్రైమ్)ఎస్‌వి. శ్రీధర్ రావు, ఏఆర్ అదనపు ఎస్‌పి అశోక్, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, ఎస్‌పి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

'స్పందన' అర్జీలకు అధిక ప్రాధాన్యత : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్పందనలో వచ్చిన ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లోని స్పందన హాలులో స్పందన, డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి కలెక్టర్ ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో సుమారు 250 అర్జీలు వచ్చాయన్నారు. ఆ అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ఒకే సమస్యపై ప్రజలను కార్యాలయాల చుట్టూ పదేపదే తిప్పుకోవద్దని అధికారులను ఆదేశించారు. అర్జీలను పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఉన్నత స్థాయి అధికారులకు పంపాలన్నారు. స్పందన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారుల పై కఠిన చర్యలు తప్పవని

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో డిఆర్ఒ ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, వరకుమార్, గ్లోరి లక్ష్మి, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కి విశేష స్పందన

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్‌లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో కల్టెర్ మాట్లాడారు.

– శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామం నుంచి బి. నాగేంద్రమ్మ ఫోన్ చేసి చేయూత పథకానికి సంబంధించి వాలంటీర్, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ నిర్దిష్ట సమయంలో తమ దరఖాస్తును నమోదు చేయలేదని, తమకు న్యాయం చేయాలనికోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయంపై విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలన్నారు.

– బేస్తవారిపేట మండలం పాపాయపల్లి గ్రామం నుంచి పి. వెంకటస్వామి ఫోన్ చేసి తాను వికలాంగుడినని, జగనన్న ఇళ్ల స్థలాలు పంపిణీలో తనకు దూరంగా స్థలాన్ని కేటాయించడంతో ఇబ్బందిగా ఉందని దగ్గరలో స్థలం ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.